క్లుప్తంగా

అంతర్గాంలో ఐటీపార్కుకు అనుమతించండి



ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే చందర్

గోదావరిఖని: నియోజకవర్గంలోని అంతర్గాం మండలంలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు అనుమతించాలని సీఎం కేసీఆర్‌ను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కోరారు. సోమవారం హైదరాబాద్‌లోని నూతన సచివాలయంలో ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే కలిశారు. రాష్ట్ర మంత్రి కేటీఆర్ పర్యటన నేపథ్యంలో ఈనెల 8న ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు అనుమతినివ్వాలన్నారు. ఐటీ పార్కు ఏర్పాటుపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

మహిళా పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలి

రామగుండంలో మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని సోమవారం రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కోరారు. దీనిపై హోం మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే వెంట టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య తదితరులున్నారు.

రహదారులు పరిశీలన



రహదారిని పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ పర్యటించనున్న నేపథ్యంలో సోమవారం బల్దియా కమిషనర్ బి.సుమన్‌రావు నగరంలోని ప్రధాన రహదారులను పరిశీలించారు. రామగుండం నుంచి గంగానగర్ వరకు రాజీవ్ రహదారి ఇరువైపులా చెత్త పేరుకుపోకుండా చూడాలని, ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని ఆదేశించారు. వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ముందు పైప్‌లైన్ లీకేజీ మరమ్మతులు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసి, రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. బల్దియా కార్యాలయం వెనక ఖాళీ స్థలాన్ని చదును చేస్తున్న తీరును, సింగరేణి స్టేడియంను పరిశీలించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్యాం, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

రైతులు అధైర్యపడొద్దు



ధాన్యం పరిశీలిస్తున్న ఏఎంసీ చైర్మన్

కమాన్‌పూర్: అకాల వర్షాలతో ధాన్యం, పంటలు దెబ్బతిన్నాయని, రైతులు అధైర్యపడొద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి రాయలింగు అన్నారు. రామగిరి మండలంలోని బేగంపేట, నవాబ్‌పేట, రత్నాపూర్‌లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని చైర్మన్ సోమవారం పరిశీలించారు. తడిసి ధాన్యాన్ని ప్రభుత్వం పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తుందని రైతులకు భరోసా కల్పించారు. ఆయన వెంట జెడ్పీటీసీ మ్యాదరమేన శారద, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శెంకేషి రవీందర్, సర్పంచ్‌లు పల్లె ప్రతిమ, బుర్ర పద్మ, గాజుల ప్రశాంతి, ఎంపీటీసీ ధర్ముల సంపత్, నాయకులు పాల్గొన్నారు.

నిధులు విడుదల చేయాలని ఎంపీడీవోకు వినతి



ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న సర్పంచులు

కమాన్‌పూర్: గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు వెంటనే చెల్లించాలని సర్పంచులు డిమాండ్ చేశారు. సోమవారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బొల్లపెల్లి శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో పలురురు సర్పంచులు ఎంపీడీవో విజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన ఎంబీ రికార్డు చేయించి ఆరు నెలలు గడుస్తున్నా... నేటి వరకు బిల్లులు రాకపోవడంతో తెచ్చిన అప్పులు చెల్లించడానికి ఇబ్బంది పడుతున్నామని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బిల్లులు చెల్లించేలా చూడాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఆకుల ఓదెలు, కట్కం రవీందర్, తొగరి అన్నపూర్ణ, ఇటవేన కొమురమ్మ పాల్గొన్నారు.



గోదావరిఖని: భారీ పతాకంతో ప్రజాపంథా నాయకుల ర్యాలీ



జూలపల్లి మండలం పెద్దాపూర్‌లో జెండావిష్కరణ



కాల్వశ్రీరాంపూర్‌లో..

ఘనంగా 'మే' డే వేడుకలు

మేడే వేడుకలు జిల్లా వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్మిక దినోత్సవం సందర్భంగా గ్రామాల్లో ఎర్ర జెండాలు ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రం, మంథని, రామగుండం నియోజకవర్గ కేంద్రాలు, గోదావరిఖని, సుల్తానాబాద్ పట్టణాలు, అన్ని మండల కేంద్రాలు, గ్రామాల్లో మేడే సందర్భంగా జెండా ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. కార్మిక క్షేత్రాల్లో ఎర్రజెండా రెపరెపలాడింది. అన్ని పార్టీల కార్యాలయాల్లో నాయకులు జెండాలు ఎగురవేశారు. కార్యక్రమాల్లో అన్ని సంఘాల కార్మికులు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. **- సాక్షి, నెట్‌వర్క్**



సెంటినరీకాలనీలో మేడే వేడుకలు



ఎలిగేడు మండలం ధూళికట్టలో..



మేడే వేడుకల్లో పాల్గొన్న మక్కాన్ సింగ్



ధర్మారంలో జెండావిష్కరిస్తున్న జిల్లా కార్యదర్శి దిలీప్



పాలకుర్తి: జెండా ఆవిష్కరిస్తున్న అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి



యైటింక్లయిన్ కాలనీ: ఎర్రజెండాలతో నాయకులు



జ్యోతినగర్: జెండా ఎగురవేస్తున్న సీఐటీయూ నాయకులు



రామగుండం: మే డే వేడుకల్లో ఆశ వర్కర్లు

రైతులకు మద్దతు ధర కోసమే కొనుగోలు కేంద్రాలు

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్

జూలపల్లి: గ్రామాల్లో రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర అందించడమే లక్ష్యంగా కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ అన్నారు. మండలంలోని కాచాపూర్‌లో ధూళికట్ట పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రఘువీర్‌సింగ్ ప్రారంభించారు. వెలుగు సమాఖ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ రమాదేవి, జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్, పీఏసీఎస్ చైర్మన్ వేణుగోపాలరావు, ఏపీఎం సుధాకర్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం తేలుకుంటలో ఎలిగేడు పీఏసీఎస్ నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్,ఎంపీపీ రమాదేవితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమాల్లో సర్పంచ్ బంటు ఎల్లయ్య, ఎంపీటీసీ శ్రీలత, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు కంది చొక్కారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గొప్ప విజయభాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ మల్లారెడ్డి, సంఘం సీఈవోలు, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న రఘువీర్‌సింగ్

బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలిగా స్వప్న

జ్యోతినగర్: బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం ఎన్టీపీసీ పట్టణ కమిటీ అధ్యక్షురాలిగా ఎన్టీపీసీ రామగుండం ప్రాంతానికి చెందిన మెడగోని స్వప్నను నియమిస్తూ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు రఘువీర ప్రసాద్, జిల్లా అధ్యక్షురాలు రమ్య యాదవ్ ఉత్తర్వులు జారీ చేశారు. మహిళలందరినీ ఏకతాటిపై తీసుకొచ్చి రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా పనిచేస్తానని, తన నియామకానికి సహకరించిన వారికి స్వప్న ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

ఎకరాకు రూ. 45 వేలు పరిహారం ఇవ్వాలి

ఓదెల: వడగండ్ల వర్షాలతో నష్టపోయిన పంటలకు ఎకరానికి రూ.45వేలు పరిహారం అందించాలని ఓదెల జెడ్పీటీసీ గంట రాములు యాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని కొలనూర్‌లో ఐకేపీ సెంటర్‌లో వర్షానికి తడిసిన ధాన్యంను ఆయన పరిశీలించారు. రైతులు అధైర్యపడొద్దని సూచించారు. సెంటర్లలో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలన్నారు. పక్కా భవనాల పేరిట కోట్లాది రూపాయలను దుర్వినియోగం చేస్తుందన్నారు. ఐకేపీ సెంటర్లలో రైతుల కోసం ప్లాట్‌ఫాంలను నిర్మించాలన్నారు. రైతులు సాగుచేసిన పంటలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. రైతులు అకాల వర్షాలతో నష్టపోతే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.



తడిసిన ధాన్యంను పరిశీలిస్తున్న జెడ్పీటీసీ

కనుల పండువగా శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణం

గోదావరిఖనిటౌన్: స్థానిక బస్టాండ్‌కాలనీ ఆర్టీసీ డిపో ఆవరణలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం స్వామివారి కల్యాణం కన్నుల పండువలా నిర్వహించారు. వేద పండితులు ఈదులపల్లి సంపత్‌శర్మ, జగన్నాథచార్యులు, కంజర్ల వెంకటాచార్యుల వేద మంత్రోచ్చారణ మధ్య కల్యాణం జరిపించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు అచ్చె వేణు, భాగ్యలక్ష్మి దంపతులు, మిట్టశంకర్, చంద్రకళదేవి, లచ్చయ్య,వెంకటమ్మ చేతుల మీదుగా కల్యాణం జరిగింది. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



తాళిబొట్టు చూపుతున్న అర్చకులు

వైభవంగా తిరుక్కళ్యాణ మహోత్సవం

ఎలిగేడు: మండలంలోని ముప్పిరితోటలో శ్రీ వేంకటేశ్వరస్వామి తిరుకల్యాణ మహోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి ఆలయంలో తిరుకల్యాణంను వేదపండితులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకుడు కొండపాక రామాచార్యుల ఆధ్వర్యంలో తిరుకల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ,భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మహాలింగేశ్వర స్వామి ప్రతిష్ఠాపన ఉత్సవాలు

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని మడిపెల్లిలో మహాలింగేశ్వర స్వామి ప్రతిష్ఠాపన మహోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. శివుడు, బొడ్రాయి, భూలక్ష్మి, మహాలక్ష్మి విగ్రహాలను ఊరేగించారు.పురోహితులు హోమాలు చేసి, భక్తులకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. కార్యక్రమంలో సర్పంచ్ అడిగొప్పుల రాణి, ఎంపీటీసీ సంపత్, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యుడు రాజమల్లు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం కన్వీనర్‌గా కాంతయ్య

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి నియోజకవర్గ అంబేద్కర్ యువజన సంఘ కన్వీనర్‌గా చాతల్ల కాంతయ్య, కో కన్వీనర్‌గా బొంకూరి నర్సయ్యను నియమించినట్లు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ సన్నీ తెలిపారు. సోమవారం వారికి నియామకపత్రాలు అందించారు. తమ పై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తామని, నియామకానికి సహకరించిన జేఏసీ రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతం, సురేందర్‌సన్నీలకు కృతజ్ఞతలు తెలిపారు.

జాతీయ ఉగాది పురస్కారాలకు కౌటం,మడిపెల్లి

కోల్‌సిటీ: జాతీయస్థాయి ఉగాది పురస్కారాలకు గోదావరిఖనికి చెందిన ఇద్దరు సామాజిక సేవకులు కౌటం బాబు, మడిపెల్లి మల్లేశ్ ఎంపికయ్యారు. ఈనెల 6వ, 7వ తేదీల్లో ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో తార ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జరుగనున్న 'మహాకుంభ నృత్యోత్సవం'లో జాతీయ ఉగాది పురస్కారాలను అందజేయనున్నట్లు అకాడమీ అధ్యక్షుడు సంకె రాజేశ్ ప్రకటనలో తెలిపారు. వీరిద్దరూ గత కొన్నేళ్లుగా చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి, జాతీయస్థాయి ఉగాది పురస్కారాలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.

పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలి

ఎలిగేడు: పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మెకు మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షుడు చింతకుంట విజయరమణారావు మద్దతు తెలిపారు. జేపీఎస్‌లను రెగ్యులర్ చేయాలని, ఓపీఎస్ వ్యవస్థను వెంటనే రద్దు చేసి వారిని రెగ్యులర్ చేయాలని, పనిచేసిన కాలాన్ని సర్వీస్‌లో పరిగణించాలని పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దీక్షకు పంచాయతీ కార్మికులు మద్దతు తెలిపారు. పార్టీ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

పెద్దపల్లిరూరల్: పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరించాలని బీసీ సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షుడు తాడూరి శ్రీమాన్ అన్నారు. పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు సోమవారం సంఘీభావం ప్రకటించారు. పల్లెల్లో ప్రగతికాంతులు కనిపించేందుకు కార్యదర్శులు పనిచేయడం వల్లేనని ప్రభుత్వం గుర్తించాలన్నారు. పెద్దపల్లి, ధర్మారం, అంతర్గాం, జూలపల్లి, ఎలిగేడు మండలాలకు చెందిన పంచాయతీకార్యదర్శులు, నాయకులు సత్యనారాయణ, సురేశ్, శ్రీనివాస్, ప్రసాద్ తదితరులున్నారు.



కార్యదర్శులకు మద్దతు తెలిపిన నాయకులు

పంచాయతీ కార్యదర్శుల దీక్షకు కాంగ్రెస్ మద్దతు

కాల్వశ్రీరాంపూర్: పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక నిరహార దీక్ష సోమవారం నాలుగో రోజుకు చేరింది. తమ ఉద్యోగాలు రెగ్యులర్ చేయాలని కోరుతూ మూతికి నల్ల గుడ్డలు ధరించి నిరసన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మునీర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు పులి ఇద్రకరణ్ రెడ్డి, మాజీ సర్పంచులు మాదాసు సతీష్, గాజనవేన సదయ్య, గ్రామపంచాయతీ కార్మికులు కార్యదర్శులకు మద్దతు తెలిపారు.

గ్రామీణ క్రీడాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహం



శిక్షణ ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

మంథని: గ్రామీణ క్రీడాకారులకు ప్రభుత్వం చేయూతనందిస్తోందని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ అన్నారు. సోమవారం మంథని మండలం ఎక్లాస్‌పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వాలీబాల్ వేసవి శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. విద్యార్థులు వేసవి సెలవుల్లో సమయాన్ని వృథా చేయకుండా ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వాలీబాల్ శిక్షణపై ఆసక్తి ఉన్న 16 ఏళ్ల లోపు బాలబాలికలు ఉపయోగించుకోవాలని, శిక్షణ నెల రోజులు ఉంటుందని వాలీబాల్ శిక్షకుడు సమ్మయ్య తెలిపారు.

హమాలీ కార్మికులకు దుస్తులు పంపిణీ

సుల్తానాబాద్ : మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో హమాలీలకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బుర్ర మౌనిక దుస్తులు పంపిణీ చేశారు. ప్రభుత్వ మార్కెటింగ్ శాఖ సంచాలకుల ఆదేశానుసారం మార్కెట్ యార్డులో పనిచేస్తున్న లైసెన్స్ హమాలీ కార్మికులు,దడువాయిలు,మహిళాకార్మికులకు యూనిఫాం లు పంపిణీ చేశామని అన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గరిగంటి కుమార్ బాబు, లెంకల రవీందర్ రెడ్డి, బోయిని ముత్యాలు, మార్కెట్ కార్యదర్శి సతీష్ కుమార్, సెక్యూరిటీ సిబ్బంది, హమాలీ,మహిళా కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

'అభివృద్ధి పనుల్లో అక్రమాలపై ఫిర్యాదు'

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి అభివృద్ధి పేరిట అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని ఈ వ్యవహారంపై లోకాయుక్తలో ఫిర్యాదు చేశామని మాజీ ఎంపీపీలు, కాంగ్రెస్ నాయకులు సి. సత్యనారాయణరెడ్డి, వేముల రామ్మూర్తి అన్నారు. పట్టణంలోని ఎల్లమ్మ, గుండమ్మ చెరువు అభివృద్ధి పనులు నాలుగేళ్ల క్రితమే పూర్తి కావాల్సి ఉన్నా.. ఇప్పటికీ సాగుతున్నాయన్నారు. ఇతర పనులకు మంజూరైన నిధులను సైతం ఎమ్మెల్యే మళ్లించుకున్నారని ఆరోపించారు. ఎల్లమ్మ చెరువులో 9 ఫీట్లు మట్టి తీయాల్సి ఉండగా 20 ఫీట్లు తోడారని, దీనిపై ఫిర్యాదు చేశామన్నారు. సమావేశంలో నాయకులు హాజీ, వేముల రాజు, రఫీయుల్లా, మునీర్, తిరుపతి, రంగయ్య తదితరులున్నారు.

పేదలపై పెనుభారం మోపుతున్న కేంద్రం

మంథని: కేంద్ర ప్రభుత్వం పేదలను కొల్లగొట్టి అదానీ,అంబానీలకు మేలు చేస్తోందని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధు విమర్శించారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా మంథని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి ఆధ్వర్యంలో కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లను బలహీన వర్గాలకు అందకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరేపల్లి కుమార్, జెడ్పీటీసీ సుమలత, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, రైతుబంధు అధ్యక్షుడు ఆకుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

భరోసా సభకు వేలాదిగా తరలిరండి

మంథని: హైదరాబాద్‌లో ఈ నెల 7న జరుగనున్న తెలంగాణ భరోసా సభకు మంథని నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో తరలిరావాలని బీఎస్పీ నియోజక వర్గ ఇన్‌చార్జి జనగామ రవికుమార్ పిలుపునిచ్చారు. సోమవారం సభకు సంబంధించిన పోస్టర్‌ను మంథనిలో ఆవిష్కరించారు. సభకు పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో బీఎస్పీ జోనల్ కన్వీనర్ కుమ్మరి సవిత, నియోజక వర్గ ఇన్‌చార్జి కుందుగుల రాజన్న, అధ్యక్షుడు రామిల్ల రాకేశ్, ప్రధాన కార్యదర్శి సంపత్ తదితరులు ఉన్నారు.

అరసం ఆధ్వర్యంలో కవి సమ్మేళనం

గోదావరిఖనిటౌన్: మేడే సందర్భంగా సోమవారం తెలంగాణ రచయితల సంఘం(అరసం) ఆధ్వర్యంలో స్థానిక స్నేహ సాహితి గ్రంథాలయంలో ఏలేశ్వరం వెంకటేష్ అధ్యక్షతను కవి సమ్మేళనం నిర్వహించారు. పలువురు కవులు, కవయిత్రులు పాల్గొని ప్రస్తుత పరిస్థితుల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ రంగం ప్రైవేటీకరణ తదితర అంశాలను తమ కవితల్లో వినిపించారు. కవులు రాకుమార, లెనిన్, నూనె రాజేశం, బి.రాజేశ్వరి, సి.సునీత,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

6 న ఓదెల మండల సర్వసభ్య సమావేశం

ఓదెల: మండల సర్వసభ్య సమావేశం ఈనెల 6న శనివారం మండలపరిషత్ కార్యాలయంలో ఉదయం 11గంటలకు ఎంపీపీ కునారపు రేణుకదేవి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జి సత్తయ్య తెలిపారు. సమావేశానికి పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి హాజరవుతారన్నారు.ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని ఎంపీడీవో పేర్కొన్నారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

పెద్దపల్లిరూరల్: అకాల వర్షాలతో పంట దిగుబడులకు నష్టం జరిగిన రైతులు అధైర్యపడొద్దని, ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో సోమవారం తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. రైతు సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సంబంధిత అధికారులు నష్టం అంచనాలు వేసి ప్రభుత్వానికి నివేదిస్తారన్నారు. ఎమ్మెల్యే వెంట జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ సెక్రటరీ దేవరాజ్ పృథ్వీరాజ్, నాయకులు జడల సురేందర్, రామచంద్రారెడ్డి తదితరులున్నారు.



తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే